## క్లుప్తంగా

### కల్యాణం.. కమనీయం



శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని గాగ్గిళ్లాపూర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి కల్యాణం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు తాడికొండ ఆగాచారి, అజయ్ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### చొప్పదండి ఎమ్మెల్యే పూజలు



ఆలయంలో ఎమ్మెల్యే సత్యం తదితరులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): లింగారెడ్డిపల్లిలో గ్రామ దేవతల విగ్రహప్రతిష్ఠ, బోనాల మహోత్సవంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ, మెరుగు రాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ సీనియర్ నాయకుడు యాదగిరి, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు కలీమొద్దీన్ అహ్మద్, ఎల్లం యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపీకృష్ణ, డీసీసీ ప్రధాన కార్యదర్శి షాబొద్దీన్, అర్బన్ మండలం అధ్యక్షుడు భిక్షపతి, చిన్నకోడూరు మండల అధ్యక్షుడు మహేందర్, రవికుమార్, చిన్న ప్రతాప్, నవీన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు ప్రోత్సాహం



దాతలు, ఉపాధ్యాయులతో విద్యార్థులు

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని బైరాన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు దాతలు రామిని చంద్రయ్య, వంటేరు లింగారెడ్డి నగదు ప్రోత్సాహకం అందించారు. దూల్మిట్ట ఎంఈఓ మీనాంజనేయులు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించడం సంతోషకరమని చెప్పారు. అనంతరం దాతలను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### నీటి ఎద్దడి నివారణకు బోరు బావులు



బోరు మోటారును ప్రారంభించిన రాంగోపాల్‌రెడ్డి

హుస్నాబాద్‌రూరల్: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంపీ నిధుల నుంచి 80 గ్రామాల్లో బోరు బావులు తవ్వించారని బీజేపీ నాయకుడు రాంగోపాల్‌రెడ్డి అన్నారు. పోతారం(ఎస్) యాదవ సంఘం భవనం దగ్గర వేసిన బోరుకు మోటారు బిగించి స్థానికులకు ఆదివారం తాగునీరు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి బోరు బావులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గ్రామాల్లో ఎక్కడ నీటి సమస్య ఉన్నా మంత్రి నిధులు విడుదల చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు లక్కిరెడ్డి తిరుమల, భూక్య సంపత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### మద్దతు ధర పెంచడం సంతోషకరం

దుబ్బాక: రైతులు పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచడం చాలా సంతోషకరమని కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్తు తిరుమల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దుబ్బాకలో ప్రధాన మంత్రి మోదీ ఫ్లెక్సీకి ఆదివారం క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో రైతులు పండించే పంటలకు మద్దతు ధర పెంచడంతో రైతులు ఆనందంలో ఉన్నారన్నారు. రైతుల సంక్షేమం కోసం తీసుకున్న ఈ నిర్ణయం వ్యవసాయం అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్‌కుమార్, శ్రీకాంత్ యాదవ్, ప్రవీణ్, రమేశ్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

# చైతన్యానికి మారుపేరు తిగుల్

- మాజీ మంత్రి హరీశ్‌రావు
- పార్టీ కార్యాలయం, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ



తిగుల్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఉద్యమ చైతన్యానికి మారు పేరు తిగుల్ అని, రాష్ట్రంలోని ఏ గ్రామంలోను లేని విధంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించడం చాలాగొప్ప విషయమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మండలంలోని తిగుల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన పార్టీ కార్యాలయంతోపాటు యువసేన యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామాల నాయకులు తిగుల్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. 2001 నుంచి మూడు సార్లు బీఆర్ఎస్ కంచుకోటగా తిగుల్ నిలిచిందని, రజాకార్ల వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న నేతలు ఈ గ్రామంలో ఉన్నారని గుర్తు చేశారు. తిగుల్‌లో పార్టీ నేతలు తమ సొంత డబ్బులతో కార్యాలయాన్ని నిర్మించుకోవడం గొప్ప విషయమని ప్రశంసించారు. పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు బాల్‌రెడ్డిని ఆయన ఘనంగా సన్మానించారు. బాల్‌రెడ్డి 13 యేళ్లుగా ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా బోధించడం అభినందనీయన్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన జగదేవ్‌పూర్ మాజీ ఎంపీపీ బాలేషంగౌడ్ తిరిగి పార్టీలో చేరారు. హరీశ్‌రావు ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పలువురు నాయకులు కూడా పార్టీలో చేరారు. ఇటీవల డాక్టరేట్, దళితరత్న అవార్డులు అందుకున్న తిగుల్ గ్రామానికి చెందిన ఉద్యమ, సాంస్కృతిక సారథి కళాకారుడు పన్నీరు శ్రీనివాస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్ భూమయ్య, ఇతర నాయకులు శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, నరేశ్, రంగారెడ్డి, చంద్రశేఖర్, రవి, రాజు, మల్లేశం, కవితారెడ్డి,

### ఘనంగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

మర్కూక్(గజ్వేల్): మండలంలోని ఎర్రవల్లిలోని పెద్దమ్మ తల్లికి హరీశ్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో మూడు రోజుల నుంచి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా ఆయన ఆలయాన్ని సందర్శించారు. ఆయనకు ఆలయ పండితులు, గ్రామస్తులు, కులసంఘం సభ్యులు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి తమవంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కరుణాకర్‌రెడ్డి, పాండుగౌడ్, మంగమ్మ, కృష్ణయాదవ్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్‌ప్రతాప్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, శ్రీనివాస్, బాల్‌రాజు, బాల్‌రెడ్డి, కృష్ణ, మహేశ్, బాబుయాదవ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎర్రవల్లిలో పెద్దమ్మ తల్లికి పూజలు చేస్తున్న హరీశ్‌రావు

# క్రీడలతోనే మానసికోల్లాసం



శిక్షణ శిబిరంలో క్రీడాకారులతో నర్సింహులు

గజ్వేల్‌రూరల్: క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు మానసికోల్లాసం కలుగుతుందని బాలల సంక్షేమ సమితి జిల్లా కమిటీ సభ్యుడు, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిన నర్సింహులు అన్నారు. మినీ స్టేడియం ఆవరణలో జరుగుతున్న ఫుట్‌బాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు తమకు ఇష్టమైన క్రీడల్లోను రాణించాలన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోచ్ నాగేశ్, రాజు, భాస్కర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

### సీపీఐ మండల కార్యదర్శిగా అశోక్



చేర్యాల(సిద్దిపేట): సీపీఐ చేర్యాల మండల నూతన కార్యదర్శిగా మండల పరిధిలోని ఆకునూరుకి చెందిన అందె అశోక్‌ను ఏకగ్రీవంగా ఎంపికచేసినట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ తెలిపారు. స్థానిక షాదీఖానలో జరిగిన 13వ మహాసభలో అశోక్ రెండో సారి ఎన్నికైనట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సహాయ కార్యదర్శిలుగా భాస్కర్‌రెడ్డి, నరేశ్, కోశాధికారిగా కనకయ్య, కార్యవర్గ సభ్యులుగా మమత, భూమయ్య, పరమశేఖర్, సుదర్శన్ తదితరులను నియమించారు.

### రేపటి నుంచి సదస్సులు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన కల్పించడానికి 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ చంద్రశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుల భూములకు చెందిన పత్రాలలో తప్పులున్నా లేదా ఏమైనా వివాదాలు ఉన్నా ఈ సభలలో రైతులు తమ దరఖాస్తులు ఇవ్వాలని ఆయన సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

ఎంఈఓ రమేశ్



మాట్లాడుతున్న ఎంఈఓ రమేశ్

కొమురవెల్లి(సిద్దిపేట): ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతోందని ఎంఈఓ రమేశ్ అన్నారు. మండలంలోని రాంసాగర్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో చదిన విద్యార్థుల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఇంగ్లిష్, గణితం ఇతర విషయాలలో మెరుగ్గా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న గ్రామానికి చెందిన 14 మంది విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఆ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను అందించారు. అనంతరం కొంత మంది గ్రామస్తులు పాఠశాలకు విరాళాలు ప్రకటించారు. కార్యక్రమంలో హెచ్ఎం నరేశ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అర్హులకు అందని ఇందిరమ్మ ఇళ్లు



మాట్లాడుతున్న శంకర్‌బాబు

హుస్నాబాద్: ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందని ద్రాక్షగా మారిందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు అన్నారు. పట్టణంలోని రాజరాజేశ్వర పంక్షన్ హాల్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం రెండు వేల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. అయితే నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు కాగా, లెక్క ప్రకారం హుస్నాబాద్‌కు 437 ఇళ్లకు గాను కేవలం 144 మందికి మాత్రమే మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టాలు అందజేశారని వాపోయారు. అవి కూడా ఇళ్లు ఉన్నవారికి, ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారికే ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులకు సంబంధించిన వారికే ఇచ్చారని, అర్హులకు ఒక్క ఇల్లు కూడా రాలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల నిబంధనలను సడలించి లబ్ధిదారుల కోరిక మేరకు ఇళ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రవీందర్, అనంతస్వామి, వెంకటేశ్, రాంప్రసాద్, నాగార్జున్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



చెక్కు అందజేస్తున్న కిరణ్‌కుమార్ తదితరులు

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని ముస్త్యాల గ్రామానికి చెందిన మీస భాస్కర్‌కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1.75 లక్షల విలువైన చెక్కును ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్త్యాల కురుమ సామాజిక వర్గానికి చెందిన మీస భాస్కర్ వైద్యానికి అధిక మొత్తంలో డబ్బు ఖర్చయిన విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి చెక్కు మంజూరు చేయించానన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులు, సతీశ్, హరిబాబు, శివకృష్ణ, బుచ్చయ్య, మల్లేశ్, సత్యనారాయణ, సిద్ధయ్య, మహేందర్‌రెడ్డి, వేణు, రాజు, వెంకట్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

**దామరకుంట గ్రామంలో..**

మర్కూక్(గజ్వేల్): సీఎం సహాయనిధి నిరుపేదలకు భరోసా ఇస్తోందని ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణయాదవ్ అన్నారు. మండలంలోని దామరకుంటకు చెందిన బక్కల ఎల్లయ్యకు మంజూరైన రూ.42వేల సీఎం సహాయనిధి చెక్కును ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గాయత్రి, బాల్‌నర్సయ్య, ఆంజనేయులు, మహేశ్, నరేశ్ పాల్గొన్నారు.

# మట్టి తరలింపుపై కట్టడి ఏదీ?

కలెక్టర్ స్పందించాలని కౌన్సిలర్ల వినతి



సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు

సిద్దిపేటజోన్: జిల్లా కేంద్రంలోని గణపతి కుంట నుంచి ఎలాంటి అనుమతి లేకుండా మట్టి తరిస్తున్నారని, స్పందించి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ప్రవీణ్, మల్లికార్జున్, సుందర్, నాగరాజురెడ్డి, తిరుమల్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏడో వార్డు నుంచి ఓ కాంగ్రెస్ నాయకుడు రైతుల పేరిట మట్టిని అక్రమంగా తరలించి, ఇతరులకు అమ్ముతున్నాడని ఆరోపించారు. రెండు రోజులగా కుంటలో తవ్వకాలు జరుగుతున్నా అధికారులలో స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎనిమిదెకరాల గణపతి కుంటను కబ్జాచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అక్రమంగా మట్టిని అమ్ముతున్న వార్డు కౌన్సిలర్ భర్త బుచ్చిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మట్టి తరలింపుపై సమగ్ర విచారణ జరిపించాలని, గణపతి కుంటను కాపాడేందుకు కౌన్సిల్ తీర్మానం చేయనుందని చెప్పారు.

**స్టేడియంలో ఏర్పాట్లు సరికాదు**

ప్రతియేటా డిగ్రీ కళాశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తారని, ఈసారి స్టేడియంలో చేయడం సరికాదన్నారు. అత్యాధునిక స్టేడియాన్ని ధ్వంసం చేయడం వల్ల క్రీడాకారులకు ఇబ్బందిగా ఉంటుందని వాపోయారు. డిగ్రీ కళాశాల మైదానాన్ని ఎగ్జిబిషన్ కోసం కిరాయికి ఇచ్చి, మంచి స్టేడియంలో వేదిక పేరిట ఏర్పాట్లు చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ప్రేమ్, రమేశ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్ జీఓను సవరించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి



చేర్యాల(సిద్దిపేట): మాట్లాడుతున్న గోపాలస్వామి

చేర్యాల(సిద్దిపేట): అంగన్‌వాడీ టీచర్, ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్‌ను పెంచుతూ విడుదల చేసిన జీఓను సవరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో వీరమణి అధ్యక్షతన జరిగిన చేర్యాల ప్రాజెక్టు అంగన్‌వాడీ యూనియన్ సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడారు. టీచర్‌కు రూ.2 లక్షలు, ఆయాకు రూ.లక్ష నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందని, అయితే అది ఎప్పటి నుంచి అమలు చేస్తారో అనే విషయంపై స్పష్టత లేదని వాపోయారు. 2024 జూలై 1 నుంచి ఇప్పటి వరకు పదివేల మంది టీచర్లు, ఆయాలు పదవి విరమణ పొందారని, జూన్ నుంచి అమలు చేస్తే వారంతా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి జీఓను సవరించి టీచర్, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్ అందేలా చూడాలని డిమాండ్ చేశారు. నాయకులు పద్మ, రవికుమార్, శోభ, బాల్‌నర్సయ్య, సత్తిరెడ్డి, సుజాత, మల్లేశ్వరి, స్వప్న, సరోజన తదితరులు పాల్గొన్నారు.

**జీపీ కార్మికుల వేతనాలు చెల్లించాలి**

గజ్వేల్‌రూరల్: పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. ఆర్అండ్ఆర్ కాలనీలోని పంచాయతీ కార్మికులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు లేకపోవడంతో పంచాయతీ బ్యాంకు ఖాతాలను మూసివేశారని, దీంతో ఐదు నెలలుగా పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. పలుమార్లు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని, ఇప్పటికైనా స్పందించి జీపీ కార్మికులకు బకాయిపడిన వేతనాలను వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మికులు స్వామి, యాదగిరి, మహేందర్, కర్ణాకర్, తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య పంటలతో అధిక లాభాలు

వ్యవసాయ శాస్త్రవేత్తలు



వెంకట్రావుపేటలో శాస్త్రవేత్తలతో రైతులు

తొగుట(దుబ్బాక): వాణిజ్య పంటలు సాగుచేసి అధిక లాభాలు పొందాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. మండలంలోని వెంకట్రావుపేట రైతు వేదికలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ మొక్కజొన్న, పత్తి స్థానంలో కందులు, పెసర్లు, వేరుసెనగ, సన్‌ఫ్లవర్, ఆయిల్‌పామ్ సాగుచేయాలన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులు దృష్టిసారించాలని సూచించారు. లాభసాటి వ్యవసాయమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. రసాయన ఎరువులు విపరీతంగా వాడటం మూలంగా భూసారం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. సేంద్రియ వ్యవసాయం దిశగా రైతులు ఆలోచించాలని కోరారు. రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా మరిన్ని సేవలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరు భూసార పరీక్ష చేయించుకోవాలని, దీంతో పోషక లోపాలను సరిచేసుకుని మెరుగైన దిగుబడి సాధించేందుకు అవకాశముందని చెప్పారు. శాస్త్రవేత్తలు రైతుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శివరామన్, శాలిని, శ్రీనివాస్, పీసీ మీనా, రమేశ్ నాయక్, ఏఓ మోహన్, ఎఈఓ సాయి కుమార్, ఎఫ్‌పీసీ చైర్మన్ రాంరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# అ'పూర్వ' సమ్మేళనం



నంగునూరు(సిద్దిపేట): సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



దుబ్బాక: ఆత్మీయ సమ్మేళనంలో గురువులతో విద్యార్థులు

నంగునూరు(సిద్దిపేట): పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాలను ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. నంగునూరు ఉన్నత పాఠశాలలో 1992–93 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పాఠశాలలో సందడి చేశారు. 32 సంవత్సరాల తర్వాత వారంతా కలుసుకోవడంతో ఆనందానికి గురయ్యారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు చెప్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో యాదమల్లు, చక్రపాణి, శ్రీనివాస్, రజినీకర్, నర్సింహులు, ఖదియాబేగం, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**చిన్నకోడూరు పాఠశాలలో**

చిన్నకోడూరు(సిద్దిపేట): స్థానిక ఉన్నత పాఠశాలలో పదేళ్ల పాటు కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై ఉత్సాహంగా కలిశారు. 2008–09 సంవత్సరంలో పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు చిన్ననాటి మిత్రులతో సరదాగా గడిపారు. అనంతరం అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు.

**ఆకారం గ్రామంలో..**

దుబ్బాక: మండల పరిధిలోని ఆకారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2012–2013లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతో ఆనాటి అనుభవాలను పంచుకున్నారు. గురువులను శాలువాతో ఘనంగా సన్మానించారు.



చిన్నకోడూరులో పూర్వ విద్యార్థుల సందడి

# ఘనంగా ఈఓ పదవి విరమణ వీడ్కోలు



విశ్వనాథశర్మ దంపతులను సన్మానిస్తున్న ఆలయ పాలక వర్గ సభ్యులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయం, సంతోషిమాత ఆలయాలలో ఈఓగా విధులు నిర్వహించి, పదవి విరమణ పొందిన విశ్వనాథశర్మకు ఆదివారం సంతోషిమాత ఆలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్‌లు మాంకాల నవీన్ కుమార్, తమ్మిశెట్టి వీరేశం, కాచం కాశీనాథ్, బచ్చు రమేశ్, ఆలయ అర్చకుడు పాడిచేటి రామకృష్ణ, ఆలయ మాజీ డైరెక్టర్‌లు గాధగోని సత్యంగౌడ్, నార్ల నాగరాజు సొప్పదండి రాము, మాధురి కల్యాణి, సువర్ణ, ఆలయ సిబ్బంది మధుసూదన్ శర్మ, శంకర్, వాసు తదితరులు పాల్గొన్నారు.